Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 117 | హైదరాబాద్ | మంగళవారం | 9 -01 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## కొత్త రేషన్ కార్డులు,రూ 500కే వంటగ్యాస్ అమలుపై రేవంత్ కీలక నిర్ణయం..!!



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయాల ప్రకటనకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్యారంటీల అమలుపై వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా మరో రెండు పథకాల అమలుకు ముహూర్తం నిర్ణయించింది. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం..తాజాగా మరో రెండు ప్రారంభం పైన నిర్ణయం తీసుకుంది. కొత్త రేషన్ కార్డులు, రూ 500కే వంట గ్యాస్ అమలు పై కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.హామీల అమలు కోసం : తెలంగాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సోనియా గాంధీ జన్మదినం నాడు మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం..రూ 10 లక్షలకు ఆరో గ్య శ్రీ పెంపు అమల్లోకి తీసుకొచ్చారు. మిగిలిన పథకాల అమలు దిశగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ప్రజాపాలన పేరుతో డిసెంబర్ 28వ తేదీ నుంచి 6 వరకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. పది రోజుల్లో మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అయిదు హామీలకు సంబంధించి 1,05,91,636 అర్జీలు రాగా.. ఇతర అభ్యర్ధనలకు సంబంధించి 19,92,747 వచ్చాయి. వీటిలో అధికంగా నెలకు రూ. 2500 ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం అత్యధిక దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం.కొత్త రేషన్ కార్డులు : ముఖ్యమంత్రి ఈ దరఖాస్తులు.. తదుపరి అడుగుల పైన మంత్రులు.. ఉన్నతా ధికారులతో సమీక్ష ఏర్పాటు చేసారు. దాదాపు 19 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసారు. డూప్లికేట్ కార్డులను తొలిగించి..అర్హత ఉన్నవారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం ప్రతీ ఇంటికి ప్రభుత్వ సిబ్బంది వెళ్లి..క్షేత్ర స్థాయి పరిశీలన తరువాత ఇందిరమ్మ కమిటీలతో కలిసి రేషన్ కార్డుల మంజూరు ప్రారంభిం చాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. గ్యారంటీల అమలుకు రేషన్ కార్డు కీలకం కావటంతో..ఈ కార్డుల మంజూరులోనూ ఎక్కడా లోపాలు లేకుండా కొత్తవి మంజరు చేయాలని ప్రభుత్వం ఆలోచనగా తెలు స్తోంది. ఈ రోజు దీనికి సంబంధించి కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.రూ 500కే వంట గ్యాస్ : ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని ఆరు హామీల్లో పేర్కొంది. సిలిండర్ ధర రూ.955 ఉండగా.. ప్రభుత్వం రూ.455 సబ్సిడీ భరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1.20 కోట్ల వంట గ్యాస్ కనెక్షన్లున్నాయి. ఇందులో దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) 89.99 లక్షల మంది ఉన్నారు. వీరికి ఏడాదికి 6 సిలిండర్లకు రాయితీ ఇస్తే ప్రభుత్వంపై రూ.2,225 కోట్ల ఆర్థిక భారం పడుతుంది. 12 సిలిండర్లు ఇస్తే అది రూ. 4,450 కోట్లవుతుంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఒక్కో సిలిండర్‌పై రూ.40 సబ్సిడీ ఇస్తోంది. మొత్తం డబ్బు చెల్లించి తీసుకున్న తర్వాత ఆ రాయితీని బ్యాంకు ఖాతాలో జమ చేస్తోంది. ఈ రెండు పథకాల అమలు పైన ప్రభుత్వం అధికారికంగా విధి విధానాల పై ప్రకటన చేయనుంది.

## మేడారం భక్తులకు సర్కార్ గుడ్ న్యూస్..

**- 50 బెడ్లతో స్పెషల్ హాస్పిటల్ నిర్మాణం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మేడారంలో టెంపరరీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ఈ దవాఖానను వినియోగించనున్నారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు వరకు జరిగే మహా జాతరకు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని సర్కార్ సూచించింది. దీనిలో భాగంగానే మేడారం జాతర పరిసర ప్రాంతాల్లో 72 మెడికల్ క్యాంపులు, 20 మొబైల్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. షిఫ్టుల వారీగా 150 మంది డాక్టర్లు, 30 మహిళా మెడికల్ ఆఫీసర్లు, 530 పారా మెడికల్ స్టాఫ్, ఇతర స్టాఫ్మరో 100 మంది ఈ క్యాంపులలో వైద్య సేవలు అందిం చనున్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకూ డదని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. మేడారం లో ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ఆరోగ్యశాఖ, ట్రైబల్ వెల్ఫేర్ విభాగాల ఉన్నతాధికారులతో సోమవారం రివ్యూ నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడంలో లోటు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 50 బెడ్ల కెపాసి టీతో తాత్కాలికంగా ఒక స్పెషలిటీ హాస్పిటల్‌ను (సమ్మక్క సారక్క వైద్య శాల) సిద్ధం చేయాలని ఆదేశించారు.మేడారంలోని ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 6 బెడ్లతో, స్పెషలిస్ట్ డాక్టర్లతో కూడిన మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు, జాతరకు పోయే రూట్లలో మరో 42 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి క్యాంపులో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, అవసరమైన అన్ని రకాల మెడిసిన్, ఎమర్జన్సీ మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. 20 మొబైల్ మెడికల్ యూనిట్లు, 15 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.బైక్ అంబులెన్స్‌లూ.. జాతర వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఇందుకోసం15 బైక్ అంబులెన్స్‌లు అందుబాటులో ఉండాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. పేషెంట్లను వీలైనంత త్వరగా మెడికల్ క్యాంపులు, సమీపంలోని హాస్పిటళ్లకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపుల్లో ట్రీట్‌మెంట్ చేశాక, ఇంకా ఉన్నతస్థాయి వైద్యం అవసరమైతే ములుగు, ఏటూరునాగారం, పరకాల ఏరియా హాస్పిటల్స్‌కు, వరంగల్ ఎంజీఎంకు పేషెంట్లను షిఫ్ట్ చేసి వైద్యం అందించాలన్నారు. జాతర ప్రారంభం కావడానికి రెండు వారాల ముందు నుంచే మెడికల్ క్యాంపులు, హాస్పిటల్ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టీనా, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డీఎంఈ త్రివేణి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవీందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గట్టిగా పోరాడితేనే విజయం సాధించగలం: కెటిఆర్

**- నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంపై బిఆర్ఎస్ సన్నాహక సమావేశం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో త్రిముఖ పోరు ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. గట్టిగా పోరాడితేనే విజయం సాధించగలమని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదని.. 420 హామీలని ఎద్దేవా చేశారు. హామీలను నెరవేర్చ లేక... అప్పులు, శ్వేతపత్రాలు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే గృహలక్ష్మి పథకాన్ని రద్దు చేసిందని చెప్పారు. ఎన్నికల్లో గెలిచేందుకు అడ్డగోలు హామీలు ఇచ్చారని దుయ్యబట్టారు. నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంపై ఈరో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసమే ప్రెస్‌క్లబ్‌లు పనిచేయాలి









**తెలంగాణ వీణ/న్యూస్ డెస్క్:** తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వయించారు. .ఈ సమావేశానికి సభ అధ్యక్షులుగా 24 న్యూస్ టీవి, మీడియాటుడే టీవీ అధినేత కే.కోటేశ్వర్ రావు (కే.కే.ఆర్) వహించారు.ముఖ్య అతిథులుగా న్యూస్ 9 టుడే అధినేత సిచ్.వి.చలపతి రాజు, ఏడబ్ల్యూజెఏ, ఎక్స్ క్లూజివ్ టివి అధినేత అనంచిన్ని వెంకటేశ్వరావు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కేబుల్ టీవీ యాజమాన్యాల తరుపున నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికి అభినందన, కృతజ్ఞత తెలిపారు. కేబుల్ టీవీ యాజమాన్యాల హక్కులు, పరిష్కారాల గురించి ప్రభుత్వంతో చర్చించి కోర్ కమిటీ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలును ప్రతి కేబుల్ టీవీ తీసుకుంటుందని, నూతన ప్రజాస్వామిక ప్రభుత్వానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని. ఇప్పటికైనా ప్రభుత్వంతో చర్చించి, ఒప్పించి ప్రభుత్వ ప్రకటనలు కేబుల్ టీవీ యాజమాన్యాలకు అందే విధంగా ఉండాలని కోర్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుంటుందని సభ తీర్మానించింది.తెలంగాణలోని అన్ని ప్రెస్ క్లబ్ లలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడే వారికి మాత్రమే అవకాశం కల్పించాలని, కానీ చాలా ప్రాంతాల్లో అలా జరగడం లేదని, కొన్ని ప్రెస్ క్లబ్ లలో మద్యంతో విచ్చలవిడిగా జల్సాలు చేస్తూ జర్నలిస్టు వృత్తికి అవమానకరంగా ప్రవర్తిస్తున్నారని, దీనిని పూర్తిగా ఖండిస్తూ త్వరలో సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి చేపట్టే ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రెస్ క్లబ్ కేవలం జర్నలిస్టుల సంక్షేమానికి, జర్నలిస్టులకు కోసమే పని చేయాలని, జర్నలిస్ట్ మనోభావాలను దెబ్బ తినకుండా చూడాలని సూచించారు. త్వరలో ఈ విషయాలపై తెలంగాణ జర్నలిస్టుల సమాజాన్ని ఏక తాటిపైకి తీసుకువస్తామని వారు తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులను చిన్నచూపు చూడటంతో పాటు, అక్రమాలు చేస్తున్న నాయకులను ప్రశ్నించిన జర్నలిస్టులపై కేసులు పెట్టి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు పత్రిక స్వేచ్ఛను ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో పెట్టిన జర్నలిస్టుల పైన కేసులను త్వరలోనే క్లోజ్ చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.కోర్ కమిటీ సభ్యులుగా...:కే.కోటేశ్వర్ రావు, హెచ్.వి.చలపతి రాజు, అనంచిన్ని వెంకటేశ్వరావు, ఎం.రవి కుమార్, కృష్ణంరాజు, జితేందర్, దేవేందర్, రవీందర్, సాజితా సికిందర్, సిహెచ్. శ్రీనివాస్ రావు, బ్రహ్మం, గిరి, రవికుమార్, సామ్రాట్ గుప్తా, గోపాల్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,వొళ్ళోజు శ్రీనివాస్ తదితరులున్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి..

**- సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సంఘీభావం**



**తెలంగాణ వీణ/ఉంగుటూరు :**అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు డిమాండ్ చేశారు.సోమవారం ఉంగుటూరులో అంగన్వాడీల సమ్మె దీక్ష శిబిరాన్ని సందర్శించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున సంఘీభావం ప్రకటించారు. వారు మాట్లాడు తూ అంగన్వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం ఏస్మా ప్రయోగిం చడం దుర్మార్గమని విమర్శించారు. నిర్బంధ చర్యల ద్వారా ఉద్యమాలు ఆగవని, అంగన్వాడీలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు. కనీస వేతనా లు, గ్రాడ్యుటి వంటి డిమాండ్స్ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులు ఏమిటో స్పష్టం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ 30 లోగా ముఖ్యమంత్రి వికలాంగుల ఉచిత ప్రయాణం పై స్పష్టత ఇవ్వకుంటే 33 జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఉద్ఘాటన ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులు ఏమిటో స్పష్టం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీ అయిన ఉచిత రవాణా సౌకర్యాన్ని అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు రాకపోవటం దురదృష్టకరమని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి 30 రోజుల గడుస్తున్న మూడు నిమిషాలకు కూడా వికలాంగుల గురించి వికలాంగుల సంక్షేమం గురించి ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వికలాంగుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఈనెల 30 లోపు ఆర్టీసీ ప్రయాణంలో వికలాంగులకు ఉచిత రవాణా కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయకుంటే 33 జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలని రాష్ట్రంలో వెంటనే వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని స్వయం ఉపాధి రుణాల కోసం గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ షరతులు లేకుండా బ్యాంకు రుణాలను అందించాలని ఇల్లు లేని నిరుపేద వికలాంగులు అందరికీ ప్రభుత్వమే 10 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లో అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ బేసిక్ లో ఉద్యోగాలు చేస్తున్న వికలాంగుల ఉద్యోగస్తులు అందరిని పర్మినెట్ చేసి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వికలాంగుల ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయటంతో పాటు వికలాంగుల ఉద్యోగస్తులకు ఆదివారం తో పాటు మరొక రోజు అదనపు సెలవు కేటాయించాలని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ జిల్లా నాయకులు ఆర్.ఎం.పి బిక్షం మిడతనపల్లి లింగయ్య సంఘం మండల అధ్యక్షుడు దేవదానం నాయకులు సంఘం గుంపుల గ్రామ శాఖ అధ్యక్షులు మోహన చారి తదితరులు పాల్గొన్నారు.



# జగనన్నకు చెబుదాం-స్పందనలో అందిన అర్జీలు 374..

**- జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించండి**

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, డి ఆర్ ఓ యం.వేంకటేశ్వర్లు, ఆర్డివో ఎన్ ఎస్ కె ఖజావలి, డిఆర్ డిఎ పిడి ఆర్.విజయరాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ కూడా అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 374 అర్జీలు అందాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం



- స్పందన లో స్వీకరించిన అర్జీల పరిష్కారం పై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి మండలస్థాయిలో ఆడుదాం-ఆంధ్ర పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం-స్పందనలో అందిన ప్రతి అర్జీ పరిష్కారంలో జవాబుదారీతనం కలబడాలన్నారు. అర్జీల పరిష్కారంలో వేగంతోపాటు నాణ్యత ఉండాలన్నారు. అందిన అర్జీలలో కొన్ని..... ఏలూరు మండలం తిమ్మవారిగూడెంకు చెందిన జీవరాజు తమ ఇంటికి వెళ్లే మార్గంలో అడ్డంగా నిర్మించిన ప్రహరీగోడ మరియు అడ్డంగా వేయించిన కరెంట్ స్థంభం తొలగించాలని అర్జీ అందజేశారు. దొరమామిడి గ్రామానికి చెందిన సూర్యనారాయణ తన భూమిని దౌర్జన్యంగా సాగుచేసుకోకుండా ఆపుచేశారని వ్యవసాయ సీజన్ అయిపోయింది కాబట్టి అతనిపై చర్యలు తీసుకొని తనకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా అర్జీ అందజేశారు. భీమడోలుకు చెందిన జాన్సన్ యంపిటిసిగా తమ పేరును ఉన్నతపాఠశాల తరగతి గదుల ప్రారంభ శిలాఫలకంలో తనపేరు తొలగించారని వారిపై చర్యలు తీసుకోమని అర్జీ అందజేశారు. టి. నర్సాపురం మండలం మధ్యాహ్నపువారిగూడెంకు చెందిన హనుమంతరావునాయుడు తమకు బొర్రంపాలెం గ్రామంలో వున్న తమ భూమికి మండల సర్వేయర్ ద్వారా కొలతలు వేయించగా భూమి తక్కువగా చూపించినారు. కావున మండల సర్వే సరిగా చేయనందున జిల్లా సర్వేయర్ ద్వారా సర్వే చేయించి తమకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పోటీచేసినా గెలవని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**- ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరడం విడ్డురంగా ఉంది**

**- సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఎద్దేవా**

**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:** కొమురవేల్లి అనేక పార్టీ లు మారిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇవ్వాలని తన అనుచరులతో పత్రిక ప్రకటన లు ఇప్పించుకునే స్థాయి కి దిగజారాడని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. సీపీఎం కొమురవేల్లి మండల సమావేశం శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరగగా జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన గెలవని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఒక నియోజకవర్గంలో రెండు లక్షల ఓట్లలో గెలవలేని కొమ్మూరి ప్రతాపరెడ్డిని భువనగిరి ఎంపీ స్థానానికి దాదాపు16 లక్షల ఓట్లు కలిగి ఏడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న స్థానానికి ఒక్క నియోజకవర్గంలో గెలవలేని ప్రతాప్ రెడ్డి ఎంపిక ఎలా గెలుస్తారని అన్నారు. గతంలో కూడా అనేక పార్టీల ద్వారా 2009లో తెలంగాణ రాష్ట్ర సమితి నుండి పోటీ చేసి ఓడిపోయాడని 2014లో బీజేపీ నుండి పోటీ చేసి ఓడిపోయాడని 2018లో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని 2023 లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి జిల్లా అధ్యక్షుడు గా ఉండి కూడా ఓడిపోయాడని ప్రజలు ఎన్నిసార్లు అవమానపరిచి ఓడించిన గుణపాఠం తెచ్చుకోకుండా మళ్లీ ఎంపీ కి పోటీ చేస్తానని అనడం గొంతెమ్మ కోరికలు కోరడం తప్ప మరొతి కాదని అన్నారు. గతం లో చేర్యాల నియోజకవర్గంలో గెలిచినప్పుడు వ్యాపారాలకు ఇచ్చిన విలువ,గెలిపించిన ప్రజలకు ఇవ్వలేదని తన సొంత గ్రామం కూడా అభివృద్ధి కి ఆమడ దూరం లో ఉందని, రాజకీయంగా దిగజారిన కొమ్మూరి ప్రతాపరెడ్డి భవిష్యత్తులో ఏ ఎన్నికలకు కూడా పనికిరాడు అని అన్నారు. ఇట్లాంటి వ్యక్తులు రాజకీయాల నుండి ఉపసంహరించుకొని వ్యాపారాలు చేసుకోవాలని, ప్రజాసేవకు పనికిరారని అన్నారు. ప్రతాప్ రెడ్డి రూపాయికి కూడా పనికి రాదని వారు ఎద్దేవా చేశారు. రాజకీయాలలో ఇలాంటి వ్యక్తులు ఉండటం ప్రజలకు అవమానకరమని కనీస విజ్ఞత లేకుండా ప్రోటోకాల్ పాటించకుండా, రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల అవగాహన లేకుండా ఉండడం చేర్యాల ప్రాంత ప్రజల దురదృష్టకరమని



అన్నారు. ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలు సిపిఎం మాత్రమే నిర్వహిస్తుందని, సిపిఎం పోరాటాలకు ప్రజలు అండదండలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మండల నాయకులు తేలు ఇస్తారి, తడూరి మల్లేశం ,సార్ల యాదయ్య ఆరుట్ల రవీందర్ శ్రవణచారి,భరత్, పవన్ మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**తెలంగాణ ఏపీ బ్యూరో/ఏలూరు:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు అందిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమి సమావేశపు హాలు నుండి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాధమిక సౌకర్యాలు ఏర్పాటు తదితర అంశాలపై నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులు 7 వేల 800 వరకు ఉన్నాయని, వాటిని నిర్దేశించిన సమయంలోగా ఎటువంటి పొరపాటు లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన, ఓటర్ల జాబితాలో రెండుసార్లు నమోదైన ఓట్ల తొలగింపునకు మరియు కొత్తగా ఓటరు నమోదుకు అందిన దరఖాస్తుల పరిష్కారంలో ఎక్కడా ఏ పొరపాటుకు తావివ్వకుండా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ,నిబంధనలు పూర్తి స్థాయిలో పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో




విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్, ఇంటర్నెట్ కనెక్షన్, విభిన్న ప్రతిభావంతుల సౌకర్యార్థం రాంపులు ఏర్పాటు వంటి కనీస ప్రాధమిక సౌకర్యాలను వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 80 ఏళ్ళు వయస్సు నిండిన ఓటర్ల ను పోలింగ్ బూత్ స్థాయి అధికారులు వారి ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఎస్ ఈ కేదారేశ్వరరావు, ఇంచార్జ్ డి ఎం హెచ్ ఓ డా. నాగేశ్వరరావు, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, ఎస్ డి సి గీతాంజలి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. ,

# ఆడ పిల్లలకు సంరక్షణకు యూనిట్

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు జిల్లా:** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆద్వర్యంలో సోమవారం జిల్లా బాగ్గల సంరక్షణా యూనిట్ చే "బేటి బచావో %- బేటి పడావో" (ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం) కార్యక్రమము లో బాగముగా పెదపాడు మండలం, పాతముప్పారు గ్రామంలో బాల్య వివాహ నిషేధ చట్టము పై అవగాహనా కార్యకమము నిర్వహించారు. ఈ కార్యక్రమము లో గ్రామా డి.సి.పి.యు సిబ్బంది, సచావాలయ సిబ్బంది, స్కూల్ టీచర్, క్రాఫ్ ఎన్. జి.ఒ ప్రతినిది ఎస్. రవి బాబు పాల్గున్నారు. డి.సి.పి.ఒ సిహెచ్.సూర్య చక్ర వేణి మాట్లాడుతూ బాల్య వివాహ నిషేద చట్టం 2006 గిరించి వివరించారు, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివిరించారు, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లి చేయడానికి ఎవరైన ప్రయత్నిస్తే వెంటనే దగ్గరలో గల అంగన్వాడి కార్యకర్త కు లేదా గ్రామా సచివాలయ సిబ్బంది మహిళా సంరక్షణా కార్యదర్శి కి లేదా స్కూల్ టీచర్ కి లేదా వి.ఆర్.ఒ కి గని తెలియపరచాలని తెలిపారు, లేదా అత్యవసర సేవా సంస్థ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి పిర్యాదు చేయాలని తెలిపారు, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లి చేయడానికి ఎవరైన ప్రయత్నిస్తే వారికి ఒక లక్ష రూపాయిలు జరిమానా మరియు రెండు సంవత్సరాల జైలు శిక్ష అమలు చేస్తారని తెలిపారు. గ్రామా సచివాలయము లో మహిళా సంరక్షణ కార్యదర్శి గారు 18 సంవత్సరాలలోపు పిల్లల వివరాలను రిజిస్టర్ నందు నమోదు చేసి వారిని నిత్యము పర్యవేక్షించాలని సూచించారు, ఇటీవల కాలం లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ,ఎం.ఎస్. నెం. 31 మరియు 39 ప్రకారము గ్రామా స్థాయి, మండల స్థాయి, డివిజన్ స్థాయి మరియు జిల్లా స్థాయి బాల్య వివాహ నేషేధఅధికారుల వివరములని తెలపడమైనది మరియు బాల్యా వివాహము నిలుపుదల చేయుటలో బాల్య వివాహ నిషేధ అధికారుల పాత్రను వివరించడమైనది.బాలల రక్షాణధికారి ఆర్. రాజేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లల తప్పనిసరిగా చదువును కొనసాగించాలని తెలిపారు, ఏ పరిస్థితులలోనైన పిల్లలు బడి మానివేస్తే వారిని గ్రామా సచివాలయ సిబ్బంది ఎడ్యుకేషన్ సెక్రటరీ గారు వారిని వెంటనే బడిలో చేర్పించడానికి తగు చెర్యలు తీసుకోవాలి మరియు అవసరమైతే వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ముందు హాజరు పరచి ఏదైనా వసతి గృహములో జాయిన్ చేయాలని తెలిపారు.కార్యక్రమము లో క్రాఫ్ ఎన్. జి.ఒ ప్రతినిధి శ్రీ ఎస్. రవి బాబు, గ్రామా సంచావాలయ సిబ్బంది మహిళా సంరక్షణా కార్యదర్శి శ్రీమతి ఎ. మహాలక్ష్మి, ఎ.ఎన్.ఎం. ఎం. శిరీష, ఎం.ఎల్.పి,ఎచ్. పులవర్తి బన్ను, స్కూల్ టీచర్, టి.రాతలు పాల్గున్నారు

# నిబంధనలను ఉల్లంఘిస్తున్న మద్యం వ్యాపారులు

- అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి
- బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపాలి
- విద్య హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలి
- ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్
- సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** ప్రభుత్వాలు మారిన వ్యవస్థలో పేరుకుపోయి ఉన్న అవినీతి అక్రమాలను రూపుమాపలేకపోతున్నామని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డే పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్లుగా విద్య ఒక వ్యాపారంలా మారిందని పేదవాడికి విద్యను దూరం చేసే కుట్రను కార్పొరేట్ శక్తులు అవలంబిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే చర్యలకు గత పాలకులు శ్రీకారం చుట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టం- 2009ని జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ దివ్యాంగులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలని కానీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే విద్యా హక్కు చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుండా రాజకీయ నాయకులను వేదికలపై కూర్చోబెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇలా చేయడం వల్ల అనధికార శక్తుల చేతుల్లోకి వ్యవస్థలు వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ ధరల కంటే అధికధరలకు మద్యం విక్రయిస్తున్న మద్యం వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆలాంటి వారి లైసెన్సుల రద్దు చేసి పీడి యాక్ట్ నమోదు చేయడం లాంటి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే ఈ మాఫియాను అడ్డుకోవడం జరుగుతుందని తెలిపారు. భద్రాద్రి జిల్లా కేంద్రంగా వందల కోట్ల రూపాయల దందా కేవలం మద్యం పేరుతో జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సాయి, చేనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, సందెల సందీప్‌లు పాల్గొన్నారు.

---

## పోచమ్మ జంక్షన్‌లో ముదిరిన ఆటో స్టాండ్ వివాదం

- సర్ది చెప్పిన ట్రాఫిక్ ఏసిపి భోజరాజు సీఐ



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ మహానగరంలో పలు జంక్షన్ లలో ఆటో స్టాండ్ విచ్చలవిడి పార్కింగ్ ల వల్ల వ్యాపారులు వాహనదారులు పాదచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చిలికి చిలికి గాలి వానయై నట్టుగా సోమవారం సాయంత్రం స్థానిక వ్యాపారస్తులు ఆటో యజమానులపై దీంతో రంగంలోకి దిగిన వరంగల్ ట్రాఫిక్ ఏసిపి భోజరాజు ట్రాఫిక్ సిఐ వెంకన్న స్థానిక వ్యాపారస్తులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు ముఖ్యంగా అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వరుసగా వ్యాపార సముదాయాల ముందర విచ్చలవిడిగా ఆటోలు పార్కింగ్ చేస్తూ ప్రశ్నించిన వారి పై దుర్భాషలాడుతూ అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా మద్యం సేవిస్తూ ఆటోలు నడుపుతున్నారు గత కొంతకాలంగా ఎన్ని ఫిర్యాదులు అందిన రాజకీయ ఒత్తిళ్లు సంబంధిత అధికారులతో ఉన్న సత్సంబంధాల వల్ల వ్యాపారస్తులతోపాటు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అయినప్పటికీ సంబంధిత అధికారులు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం నగరంలోని పార్కింగ్ స్థలాలు ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక వార్త కథనంతో త్వరలో మీ ముందుకు

## ఐదేళ్లలో చేయలేనిది నెలలో చేస్తానంటూ నిధులు లేని జీవోలు: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఏజెన్సీ వాడు ఇచ్చే కుట్టు మిషన్లను నీవేదో ఇస్తున్నట్లు ప్రకటించడం నీ దివాలా కోరుతనానికి నిదర్శనంవిశ్వ జ్యోతి ప్రతినిధి నర్సంపేటరాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉనికిచాడుకోవడం కోసం మీడియా సమావేశాలు గత ఐదేళ్లుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చోద్యం చూస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థిగా ప్రకటన అయిన తర్వాత నిధులు తెచ్చానంటూ జీవోలు చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎద్దేవ చేశారు. ఈరోజు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రైవేట్ ఏజెన్సీ వాళ్ళు స్వచ్ఛందంగా పేద ప్రజలకు కుట్టు మిషన్లు బహుకరిస్తున్న సమయంలో తానే బహుకరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఉనికి చాటుకొని గత ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వ్యూహరచన పన్నారని కానీ గమనించిన ప్రజలు కర్రుగాల్చి వాత పెట్టారని ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా అంతర్గతంగా దరఖాస్తు తీసుకొని దళిత బంధు ఇస్తామంటూ ఒక్కొక్క యూనిట్ని ఐదుగురు పంచుకోవాలంటు అగ్రిమెంట్లు రాయించి దళితులను మోసం చేసి నేడు మాత్రం దళిత బంధు సాంక్షన్ అయింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పేద కుటుంబానికి కూడా ఇల్లు గాని 100 గజాల స్థలం గాని ఇప్పించలేని మాజీ ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ ఎన్నికల ముందు పేద ప్రజలతో పునాదులు వేయించి కనీసం వారికి లబ్ధిదారుల పత్రాలను సైతం చూపించని దౌర్భాగ్యుడు అని అన్నారు రైతు పనిముట్లకు సంబంధించి ఐదు ఏళ్ళుగా గుర్తుకురాని రైతులు ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ కు ఒక నెల రోజుల ముందు చూపించడం ఐటెం రాజకీయాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని మరో మారు ప్రెస్ మీట్ లు పెట్టి తనను ఉద్దేశించి మాట్లాడితే ప్రజల చేతిలో మరో మారు గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడింది అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నియజకవర్గ నాయకులు మండల నాయకులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు,మహిళ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు,%చీూఖ×% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎండి బలరాంకు శుభాకాంక్షలు





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి సీఎండీగా నూతనంగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా కొత్తగూడెంకు వచ్చిన ఎన్.బలరామ్ ని సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణరావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరక్టర్(పి అండ్ పి)జి.వేంకటేశ్వర రెడ్డితో పాటు అన్నీ శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, రాజకీయ నాయకులు, యూనియన్ నాయకులు, ఎస్సి, ఎస్టి బిసి అసోషియేషన్ సభ్యులు, ఉద్యోగులు, సేవా సభ్యులు సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయ సిఎండి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జన భాగీధారీ -ప్రజల భాగస్వామ్యం..

- ఈనెల 10వ తేదీ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు..
- పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లు నమోదు చేసుకోవాలి..
- నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు జిల్లా:** జన భాగీధారీ -ప్రజల భాగస్వామ్యం - జనవరి 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని "సామాజిక న్యాయ మహా శిల్పం " పేరుతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆవిష్కరించనున్నారని ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ తెలిపారు. ఆ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈనెల10వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఇంటర్మీడియేట్ ఆ పై చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మరియు 26 సంవత్సరాల వయసు దాటిన యువతి యువకులకు వేరువేరుగా వకృత్వ పోటీలు నిర్వహించబడును. పోటీలో నెగ్గిన విజేతలకు మొదటి బహుమతిగా మూడువేల రూపాయలు రెండో బహుమతిగా వెయ్యి రూపాయలు వెలసి 8 వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వబడును. మరియు ఏలూరు నగర కార్పొరేషన్ చే ప్రశంసా పత్రము బహుకరించడం జరుగుతుందన్నారు. కనుక నగరంలోని విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు ఈ క్రింది అంశాలపై మాట్లాడేందుకు సమాయత్తం కావలసిందిగా కోరారు. ఆసక్తి గల వారు తమ పేర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అండ్ మేనేజర్ పి కృష్ణమూర్తి వారికి ఈనెల 10 వ తేది ఉదయం 10.00 గంటల లోపు అందజేసి నమోదు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియేట్ మరియు ఆపై విద్యార్థులకు ౨ ఆర్థికవేత్త గా అంబేద్కర్, విద్యార్థినులకు సామాజిక ఉద్యమ కారునిగా అంబేద్కర్, మరియు యువకులకు - అంబేద్కర్, కుల నిర్మూలన - యువతులకు ౨ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాణం అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. అదే విదంగా 8 నుంచి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించబడతాయన్నారు. విద్యార్థులకు ౨అంబేద్కర్ ఆలోచనలు, విద్యార్థినులకు అంబేద్కర్ రచనలు, ముఖ్యాంశాలపై పోటీలు నిర్వహించబడతాయన్నారు.

## నాణ్యతతో ఉన్న ఆహారం ఇవ్వాలి



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ ఏలూరు:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి కె. రత్నప్రసాద్ సోమవారంశనివారపేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలోని బాలురకు అందించే సౌకర్యాల పైన వివరణ అడిగి తెలుసుకున్నారు, పరిసరాల శుభ్రత, ఆహార నాణ్యత మరియు విద్యాబోధన మొదలైన అంశాలపై వసతిగృహములోని బాలురలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. తదనంతరం సిబ్బందితో పాటు మాట్లాడుతూ పరిసరాలు మరింత శుభ్రంగా ఉండాలని అలాగే ఆహార పదార్థాల నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సూపరింటెండెంట్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనుచరుడు

- కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆవేదన



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాశీబుగ్గ ప్రాంతంలోని గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ దందా ఎక్కువైపోయింది, గల్లీ లీడర్ నుండి రాష్ట్రాన్ని లీడర్ వరకు వరంగల్ తూర్పు రియల్ ఎస్టేట్ భూకబ్జాలు దందాలు అనేకం జరిగాయి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బాధితులు ఒక్కొక్కరు బయటకి వస్తున్నారు ఇదే విషయం నా పేరు సందీప్ నేను కాంగ్రెస్ పార్టీ కార్యకర్త. నా దగ్గర డబ్బులు తీసుకొని నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తి గురించి నేను మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సోషల్ మీడియా ద్వారా మీ అందరికీ విన్నపం ఇలాంటి వ్యక్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని నాకు జరిగిన అన్యాయం వేరే వాళ్లకు జరుగొద్దు అని సోషల్ మీడియా ద్వారా విన్నపం చేసుకుంటున్న వరంగల్ కాశీబుగ్గ శాంతినగర్ కి చెందిన చిర్ర అభిషేక్ ఆలియాస్ లడ్డు అనే వ్యక్తి తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కు ప్రధాన అనుచరుడిని అని చెప్పుకుంటూ గత ఐదు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ దందా ల్యాండ్ కబ్జాలు షాపులు ఖాళీ చేయించడం అలవాటు గతంలో కూడా ఇతనిపైన మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. ఇతను రెండు యేండ్ల క్రితం ప్లాట్ అమ్మకానికి ఉంది అంటూ నా దగ్గర 2లక్షల రూపాయలు తీసుకొని ప్లాట్ ఇవ్వడు ఇటు డబ్బులు ఇవ్వడు వెళ్లి అడిగితే నా మీదకి ఎదురుదాడి చేస్తున్నాడు దయచేసి ఇతని అక్రమాలపైన విచారణ జరిపి తగిన చర్య తీసుకోవాలని టాస్క్ ఫోర్స్ పోలీసులను కోరుతున్నాను నాకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## ఇసుక లారీలను నియంత్రించాలని అధికారిని ఆదేశించిన మంత్రి సీతక్క

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** అధిక లోడు వచ్చే లారీలతో రోడ్లు మొత్తం గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. మేడారం జాతర దృశ్య ఇసుక లారీల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాల్సిన బాధ్యత మన పైన ఉండిఓవర్ లోడ్‌తో వచ్చే లారీలను అనుమతించకుండా అధికారులు చర్యలు తీసుకోండి. మేడారం జాతర పనుల విషయములో అలసత్వం వహిస్తే సహించేది లేదు. అధికారులను అయితే ఇంటికి కాంట్రాక్టర్లు అయితే బ్లాక్ లిస్ట్‌లోకి..



## పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి



**తెలంగాణ వీణ/ఓయూ:** డప్పు, చెప్పుకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్‌తో వచ్చే నెల 29 న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంను హబ్సిగూడా లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వంగపల్లి మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి మాధిగలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కూడా మా న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఏ స్వార్థం లేకుండా మాదిగలు మలినాన్ని చేతులతో ఎత్తి పోస్తున్నారని అన్నారు. డప్పుతో పోరాటాన్ని,చెప్పుతో రక్షణ కల్పించిన జాతి మాదిగ జాతి అన్నారు.కాబట్టి మాదిగల న్యాయమైన కోరికలను నెరవేర్చాలని అన్నారు.

## దుర్గంధం గలిజ్ రక్తపు మరకలు వాసనతో వార్డులో ప్రజలు ఇబ్బందులు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** హన్మకొండ జిల్లా స్థానిక పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోని ఇండ్ల మధ్యలో స్మశాన వాటిక పెట్టెలు నిల్వ చేస్తున్న వైనం జరుగుతున్నది. వాటిలోని ఇండ్ల మధ్యలో నివసిస్తున్న కుటుంబాలందరూ కలిసి పరకాల పట్టణం కమిషనర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు ప్రజలు మాట్లాడుతూ గత నెల కిందట పరకాల పట్టణంలో లైన్స్ క్లబ్ ద్వారా పనిచేసే స్మశాన కైలాస రథం నడిపే డ్రైవర్ గా పనిచేసే అమ్మాయి గత నెల రోజుల కిందట ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. దానికి పర్మిషన్ కూడా లేకుండా స్మశాన వాటికి పెట్టెలు ఆ ఇంటిలో నిలువ చేయడం జరుగుతున్నది. వాటి వలన వాడలో దుర్గంధం గలీజు వాసన రక్తంతో' వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అనారోగ్యం మరియు చిన్నపిల్లలు ఆరోగ్యాల పాలు అవుతున్నారు దీని ద్వారా ఆ వాసనతో వీధి కుక్కలు రాత్రంతా మోరగడం వలన ఇబ్బంది పడుతున్నారు అందువల్ల దయచేసి దీని నుండి రక్షణ కల్పించాలని ఆ కాలనీవాసులు ఇండ్ల కుటుంబాల ప్రజలు వారు అక్కడి నుండి తొలగించాలని విన్నవించడం జరిగింది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఈ సమస్యల నుంచి పరిష్కారం చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఏకెల్లీ కుమారస్వామి మడికొండ రవీందర్ మడికొండ జయరాజ్ బొచ్చు అశోక్ ఒంటెరు ప్రభాకర్ మడికొండ చంగల్ బొమ్మకంటి చంద్రమౌళి బొచ్చు సదానందం బొచ్చు రవి ఒంటేరు మంజుల లక్ష్మణ్ జీవన్ రాజయ్య మడికొండ సుధాకర్ లంకదాసరి భాస్కర్ అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్పీ రోహిత్ రాజును కలసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రోహిత్ రాజును జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసిన మొక్కను ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ జిల్లాలో ఆయన పనిచేసిన సమయంలో శాంతిభద్రతల విషయంలో అయన అనుసరించిన శైలిని జిల్లా ప్రజలు మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీంపాషా, రాజు, సాయి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాకాల చివరి ఆయకట్టు వరకు నిరందిస్తాం

### - నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** రాబోయే ఖరీఫ్ పంట నాటికి తూముల మరమ్మతు చేయిస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతిపాకాల చెరువు కింద రవి పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈరోజు యాసింగి రవి పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు తూములను లేపి నీటి విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న హనుమాన్ కట్ట మైసమ్మలకు పూజలు నిర్వహించి అనంతరం తూముల ద్వారా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తూముల నుండి నీరు లీకేజీ ద్వారా పోతున్న మరమ్మత్తులు జరగలేదని రాబోయే ఖరీఫ్ నాటికి తూములను పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేసి నీటినిలువకు కృషి చేస్తానని కాంగ్రెస్ అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వాన్ని ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలు నిర్వహణకు పరేడ్ మార్చ్ ఫాస్ట్ పోలీస్ గౌరవ వందన నిర్వహణ కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. మైదానంలో ఏర్పాట్లు స్టేజి అలంకరణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ను, జిల్లా ఉద్యాస అధికారికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. కార్యక్రమాలు టైంటు టైం నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు డిపిఆర్‌కు ప్రగతి నివేదికలు అందచేయాలని చెప్పారు. అసెట్స్ పంపిణి స్టాళ్లు ఏర్పాటు చేయాలని డిఆర్డిఓకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు అత్యవసర చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయాలని చెప్పారు. అతిథులు, విద్యార్థులు,





ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లుతో పాటు సైన్బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపల్ మైదానంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా తయారు చేయాలని చెప్పారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. మండలవారిగా వీడియో కాన్ఫరెన్సు ద్వారా నమోదు తహసిల్దారులను యంపిడిఓలను వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ వేగవంతం చేయుటకు అదనంగా కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు ఆర్డీఓలు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. తక్కువ నమోదు జరిగే మండలాలు మున్సిపాల్టీలలో అదనపు టీములు ఏర్పాటు చేయాలని చెప్పారు. తక్కువ టీములు వల్ల నమోదు తక్కువగా జరుగుతుందని వేగవంతం చేయాలని చెప్పారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు రెండు షిఫ్టుల్లో రెండు టీములతో నమోదు ప్రక్రియ జరగాలని చెప్పారు. ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా ప్రతి సమాచారం జాగ్రత్తగా నమోదులు చేయాలని చెప్పారు. నమోదు ప్రక్రియకు ఇచ్చిన లాగిన్స్ ప్రకారం జరగాలని చెప్పారు. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు ఆదాయపు, వ్యయ వివరాలు సమర్పణపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిర్వహించనున్న అవగాహన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులుస్వీకరించి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమస్యనుపరిష్కరించాలని ధరఖాస్తులు చేసిన ఆర్జీదారులను వివరాలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలనిఅధికారులకు ఎండార్స్ చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని ఇలా ఉన్నాయి. సారపాక గ్రామం బూర్గంపాడు మండలానికి చెందిన పూజారి శ్రీదేవి భద్రాచలం మొబైల్ కోర్టు నందు 8 సంవత్సరాల నుండి స్వీపర్ కం కుక్గా పనిచేయుచున్నానని తనకు జీవించడానికి ఎలాంటి ఆదాయ వనరులు లేవని భర్త చనిపోయారని తనకున్న ఇద్దరి సంతానం పోషణ చదువులకు వచ్చే వేతనం 6 వేల రూపాయలు సరిపోవడం లేదని అది కూడా రెండు మూడు నెలలకొకసారి ఇస్తున్నారని తనకు కాంట్రాక్టు పద్ధతిలో కుక్కు పోస్టు ఇప్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం జయమ్మ వికలాంగుల కాలనీలకు చెందిన ఇసనపల్లి నాగరాజు ఎస్.కె.రెబానా,





యం.వెంకటేశ్వర్లు గతంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేయగా అర్హులైన పేదలను గుర్తించి ఎంపిక చేసి ప్రభుత్వం ద్వారా విచారణ నిర్వహించియున్నారని, కానీ ఇంతవరకు ఆ ఇళ్లను ఇవ్వలేదని ఆ ఇళ్లను మాకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్ఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం శంభునిగూడెం గ్రామానికి చెందిన సనప కృష్ణవేణి భర్త బట్టు సురేష్ (లేటు) కోయ కులానికి చెందిన తాను 24.5.2011న అంగన్వాడి కార్యకర్తగా విధుల్లో చేరి 4 నెలలు విధులు నిర్వహించానని తరువాత గోప్యాతండా వాసులు స్థానికంగా ఉన్న వారికి ఇవ్వకుండా వేరే గ్రామం వారికి ఉద్యోగం ఇచ్చారని పిర్యాదు చేయడం వల్ల తన యొక్క నియామకాన్ని నిలిపివేశారని విచారణ నిర్వహించి తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం సంక్షేమ అధికారికి ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలం బబ్బువారిగూడెంకు చెందిన కట్టం అర్జమ్మ భర్త భీమయ్య గత సంవత్సరం నిర్వహించిన పోడు భూముల సర్వేలో పట్టాదారు పాసుపుస్తకం 9ఏ అని వచ్చిందని, దానిలో 9 కుంటలుగా నమోదైందని దానికి రైతుబంధు నిధులు కూడా రావడం లేదని అట్టి పాసుపుస్తకం ప్రింటు తప్పుపడిందని సరిచేసి ఇస్తామని చెప్పారని ఇంతవరకు ఇవ్వలేదని అట్టి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్డిఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్
### - విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
### - కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి కృష్ణయ్య

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్కొత్తగూడెం సైబర్ క్రైమ్ డిఎస్పి కృష్ణయ్యలు అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల నందు విద్యార్థులకు సైబర్ నేరాలపై సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్యలు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ మానవ అక్రమ రవాణాల అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని మొబైల్ ఫోన్కు ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్




చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. తమ క్రెడిట్ డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు. కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారని అవి తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచేసుకుని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వివిధ విభాగాలుగా సైబర్ మోసగాళ్ళ ప్రజలపై గురిపెట్టె అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్లో జరిగే లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండి సైబర్ నెరగాలకు మోసాలకు బలికావద్దన్నారు. మహిళలు చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098 సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 పోలీస్ సహాయం కోసం డయల్ 100కు సమాచారం అందజేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక ప్రాచుర్యంలో ఉన్న కొరియర్ సర్వీసుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆన్లైన్లో బుక్ చేసిన వస్తువులు ఉన్నాయో లేదో చూసిన అనంతరమే నగదును కొరియర్ సర్వీస్ ఏజెంట్లకు ఇవ్వాలని లేని పక్షంలో మోసపోయే అవకాశాలు ఎక్కువ శాతం నమోదు అవుతున్నాయని తెలిపారు. ఆన్లైన్ వ్యాపారం చేసే సమయాల్లో నగదును పెట్టుబడిగా చేస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆన్లైన్ బెట్టింగ్ గ్యాంబ్లింగ్ తో పాటు కస్టమర్ కేర్ నుంచి తమకు ఫోన్ చేస్తున్నామని వివరాలు అడుగుతే ఇవ్వకూడదని డిఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2 టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ చిల్కానగర్ డివిజన్, కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** 52 లక్షల వ్యయంతో చిలకనగర్ డివిజన్ లో ని శ్రీనగర్ కాలనీలో నూతన సిసి రోడ్లుసిసి రోడ్ పనులను అధికారులతో పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల,చిలకనగర్ డివిజన్ శ్రీ నగర్ కాలనీలో 52 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లొ బస్తీలలో కాలనీలలో ప్రణాళిక బద్ధంగా నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నమని అన్నారు, జిహెచ్ఎంసి ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి మాటని నిలబెట్టు కుంటూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఎన్నికల కోడ్ వల్ల జాప్యం జరిగిన సీసీ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నందుకు శ్రీ నగర్ కాలనీ ప్రజలు కార్పొరేటర్ గీత ప్రవీణ్ ను అభినందిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజ్ కుమార్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మహమూద్, శ్యామ్,బాలు, ఎండీ అమీన్, కాంట్రాక్టర్ పాండు వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్ ఫ్యాషన్ షోలో మొదటి స్థానంలో శిగ నికున్ష్ గౌడ్



**తెలంగాణ వీణ/ఉప్పల్ :** హైదరాబాద్ ఉప్పల్, డిఎస్ఎల్ వర్చువల్ మాల్ లో అన్ లిమిటెడ్ ఫన్ సంస్థ ఆధ్వర్యంలో కిడ్స్ ఫ్యాషన్ షో 2024 అంగరంగ వైభవంగా జరిగింది. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 50 మంది పిల్లలు ఈ ఫ్యాషన్ షో లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. చిన్న చిన్న పిల్లలు బుడ్డి బుడ్డి డ్రెస్సులు వేసుకొని వాక్




చేస్తూ అలరించారు. ఈ కిడ్స్ ఫ్యాషన్ షో లో ఉత్తమ దుస్తుల ప్రదర్శన లో కేర్ మోడల్ హై స్కూల్ కి చెందిన శిగ నికున్ష్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచాడు. సంస్థ నిర్వాహకులు నికున్ష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి బహుమతి తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అన్ లిమిటెడ్ ఫన్ సంస్థ డైరెక్టర్ సోమేష్ ఆనంద్ మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే చదువుతో పాటు తమలో ఉన్న నైపుణ్యాలను బయటకుతీసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే భవిష్యత్తు లో ముందుకు వెళ్ళడానికి దోహదపడుతుందన్నారు. ఫర్ఫామెన్స్, స్కిల్స్ వారికి భవిష్యత్తులో ఒక భాగం అవుతాయనే ముఖ్య ఉద్దేశ్యంతో ఇలాంటి ఈవెంట్స్ చేస్తున్నామని పేర్కొన్నారు.

# పార్లమెంటు స్థానాలకు బిజెపి ఇంఛార్జీల నియామకం

**- 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి బాధ్యతలు అప్పగింత**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి నేతలు వ్యూహ రచనలు చేస్తున్నారు. సోమవారం ఆ పార్టీ చీఫ్ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో పది కమిటీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్లమెంటు పొలిటికల్ ఇంఛార్జీలను బిజెపి ప్రకటించింది. ఇప్పటివరకు పట్టణాలు, నగరాలకే పరిమితమైన పార్టీ మరింత పుంజుకోవాలని ప్రయత్నాలు వేగం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న స్థానాలతోపాటు మరిన్ని ఎంపీ సీట్లలో గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందులో భాగంగా లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలను నియమించింది. 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు.**పార్లమెంటు ఇన్‌చార్జులు..:** హైదరాబాద్: రాజాసింగ్,సికింద్రాబాద్:ఎంపీ లక్ష్మణ్,మల్కాజిగిరి:పైడి రాకేశ్ రెడ్డి,చేవెళ్ల:ఏవీఎన్ రెడ్డి,నిజామాబాద్:ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఖమ్మం:పొంగులేటి సుధాకర్ రెడ్డి, మహబూబాబాద్: గరికపాటి మోహన్‌రావు,పెద్దపల్లి: రామారావు పాటిల్, వరంగల్:మర్రి శశిధర్ రెడ్డి,కరీంనగర్:సూర్యనారాయణ గుప్తా, జహీరాబాద్:కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,మెదక్:పాల్వాయి హరిబాబు,నల్లగొండ:చింతల రామచంద్రారెడ్డి, భువనగిరి:ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

# తిరుమల కాలనీలో సైన్ బోర్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమలనగర్ కాలనీకి సంబందించిన ప్రతీ ప్రధాన ప్రదేశంలో కాలనీల ఇళ్లను సులువుగా గుర్తించే విధంగా గుర్తింపు సైన్ బోర్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీకి సంబందించి ఏ విధమైన పని ఉన్నా, మంచినీటి, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ అలాగే ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, ముత్యం వెంకన్న గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృష్ణ, శశికళ, కరుణాకర్ మరియు కార్యవర్గం బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల నూతన సీఐకి శుభాకాంక్షలు

**-బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**




**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** నియోజకవర్గంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు ని, బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రవిసింగ్ మిత్రబృందం శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్ రావు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# సుఖీభవ చాయ్ అవుట్ లెట్ (టీస్టాల్)నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ చౌరస్తాలో సుఖీభవ చాయ్ అవుట్ లైట్ ( టీ స్టాల్ ) ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధార పడకుండా తన సొంత కాళ్లపై నిలబడాలని ఒక గొప్ప సంకల్పంతో స్వయం ఉపాధి కల్పించుకొని సుఖీభవ టీ స్టాల్ ని ఏర్పాటు చేసుకున్నటువంటి బండి శ్రీధర్ యాప్రాల తరుణ్ రెడ్డి అభినందిస్తూ, వారికి ఆ దేవుడు ఆశీర్వదించాలని, నాణ్యమైన చాయిని ప్రజలకు సరసమైన ధరలకు అందించి ఎంతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ పిట్టల నరేష్, మహేందర్, జెట కిషోర్, నిరంజన్,శేఖర్,మహమూద్, చేర్యాల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, షఫీ,, హనీఫ్, గౌస్, అశోక్ చారి, పెద్ద ఎత్తున చిల్కానగర్ ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులపై సంతకం చేసిన బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజక వర్గం ఎమ్మెల్యే తన కార్యాలయము సైనిక్పురిలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులకు సంబందించిన ఫైల్స్ మీద సంతకం చేసిన బండారి లక్ష్మారెడ్డి

# ఇంటింటికి అయోధ్య అక్షింతలు





**తెలంగాణ వీణ/శామీర్‌పేట్ :** ఉమ్మడి శామీర్పేట్ మండలంలో అయోధ్య శ్రీరామ అక్షింతలు పండుగ వాతావరణం లో గ్రామాల్లో ఇంటింటికి పంచుతున్నారు. శామీర్ పేట్ మండలం అలియాబాద్, ముడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామం లో అయోధ్య నుంచి విచ్చేసినటువంటి అక్షంతలను మరియు లక్ష్మణ సీత సమేత రామచంద్రమూర్తి ఉత్సవ విగ్రహాలను విగ్రహాలతో గ్రామంలో గల హనుమాన్ దేవాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో గడపగడపకు అక్షంతలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి గ్రామ సర్పంచ్ జ్యోతి బలరాం మాజీ సర్పంచ్ నరసింహులు మాజీ ఉప సర్పంచ్ విశ్వేశ తప్పట్లా నరేందర్ గవ్వల వేణు మమ్మలపల్లి మల్లేశా కొంపల్లి సత్యనారాయణ మేడోజి బలరాం అలియాబాద్ లో మాజీ వైస్ ఎంపీపీ హృదయకుమారు,సంజీవ రెడ్డి, గోపాల్, వెంకటేష్, బిక్షపతి, సత్యనారాయణ, సూర్య శేఖర్,సతీష్, సోమి రెడ్డి,గ్రామస్తులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తెలంగాణ వీణ/బాచుపల్లి:** బాచుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా తాత్కాలికంగా విద్యుత్తు నిలుపుదల జనవరి 9 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు 33 కేవీ బాచుపల్లి సబ్‌స్టేషన్ ఎఫ్ కెవి ఎల్ 132కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్తు ఆపివేయబడుతుంది. ప్రభావిత ప్రాంతాలు బాచుపల్లి వీఐజీ,సాయినగర్,రాజీవ్ గృహకల్ప, జిపిఅర్ లేఅవుట్ ఐడిపిఎల్ కాలనీ, రెయిన్‌బోకాలనీ,ప్రణీత్ కె ఆర్ సిఆర్ కాలనీ,క్రాంతినగర్ కాలనీ,శ్రీహోమ్స్ కాలనీ, శ్రీనివాస లేక్‌వ్యూ, బాచుపల్లి పోలీస్ స్టేషన్,బొల్లారం ఐ ఎన్ డీ ఏరియా,ఎస్ ఎల్ జి హాస్పిటల్,మమతా హాస్పిటల్ పై ప్రాంతాలలో తాత్కాలికంగా విద్యుత్తు నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ బాచుపల్లి ఒకానొక ప్రకటనలో తెలిపారు.

# రాచకొండ సిపిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గరిక సుధాకర్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** రాచకొండ పోలీస్ కమిషనర్. జి సుధీర్ బాబు ని.. మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమ నేత జయశంకర్ అవార్డు గ్రహీత గరిక సుధాకర్

# న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ రోహిత్ రాజు



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు.

# కూనంనేనికి సన్మానం





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి నయీమ్ ఖురేషి కార్యాలయంలో రెల్లి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, నయీమ్ ఖురేషికి సైతం ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ రెల్లి సంఘం వారికీ కమ్యూనిటీ హాల్, కిన్నరసాని తాగునిటీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సెక్రటరీ సాబీర్ పాషా తో పాటు నయీమ్ ఖురేషి, దుర్గాప్రసాద్, గంగాధర్ రావు, గణేష్, సాంబ, నర్సింహా, కళ్యాణి వెంకటేశ్వర్లు, రెల్లి సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఏబీవీపీ నూతన నగర కమిటీ ఎన్నిక



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో నగర మహాసభలు నిర్వహించుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విభాగ్ సంఘటనా మంత్రి బోడ లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని తెలిపారు ఏబీవీపీ జాతీయ పునర్ నిర్మాణం కోసమే విద్యార్థుల సమస్యల కోసమే హరినిసలు కష్టపడుతుందని తెలిపారు రాష్ట్ర కార్యాసమితి సభ్యులు బీరకాయల వివేక్వర్ధన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది సిద్దిపేట నగర కార్యదర్శిగా వర్ధోలు హరీష్ ,నగర ఉపాధ్యక్షుడిగా నవీన్, పెద్ది వివేక్ ,నగర సంయుక్త కార్యదర్శిలుగా రాకేష్,సతీష్ ,స్వప్న జోనల్ ఇన్చార్జులుగా పరశురాం,మారుతి, నందు నగర మహిళా కన్వీనర్ గా వనిత మరియు వివిధ ఆయామాల కన్వీనర్ లను ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి రాష్ట్ర, కార్యవర్గ సభ్యులు చింతల పవన్, జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ ప్రణయ్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ చరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కేసు నమోదు

**- బాధితుల కుటుంబానికి ఒక నెల నిత్యాంతర సరుకులు**



**తెలంగాణ వీణ/పోలవరం:** పోలవరంలోని బాపూజీ కాలనీలో హత్యకు గురైన సంకుర.బుజ్జమ్మ కుమారుడు సంకుర.ఉమశంఖర్ బాబు కు సోమవారం బియ్యం,తదితర నిత్యావసర వస్తువులను పోలవరం మండల ఎం.పి.పి.ఎస్.వెంకటరెడ్డి,తహసిల్దార్ బత్తుల.సుమతి లు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతు ఎస్సి .ఎస్టీ కేసు నమోదు కావడంతో ఒక నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు అందజేశామన్నారు.25 కేజీల బియ్యం,ఒక కేజి పప్పు,ఒక కేజి పామాయిల్,ఐదు కేజీల కూరగాయలు ఇచ్చినట్లు వివరించారు.ఇంకా నష్ట పరిహారం వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎన్. ప్రసాదరావు వి.ఆర్.ఒ.లు ప్రసాద్,దత్తు, వై.సి.పి.నాయకులు ఎం.దుర్గాప్రసాద్,కేదాసు వెంకట లక్ష్మి నరసింహరావు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి యుపిఎస్ పాఠశాలలో అంగన్వాడి కేంద్రం ప్రారంభం

**- ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం**





**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఇంతకుముందు ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాన్ని యూపీఎస్ ఎర్రవల్లి పాఠశాలలో ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, స్థానిక సర్పంచ్ కలిసి ప్రారంభించారు . అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఆట వస్తువులు, కుర్చోవడానికి కుర్చీలు , టేబుల్స్ దాతల సహకారంతో సుమారు మూడు లక్షల రూపాయలతో ఏర్పాటు చేయించిన సర్పంచ్ భాగ్య బిక్షపతి ని అభినందించారు. మండలంలోనే ఎర్రవల్లి అంగన్వాడి కేంద్రం మోడల్ గా నిలుస్తుందన్నారు. యుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్యారాణి,అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి, ఆయమ్మ ఎల్లమ్మ, వార్డు సభ్యులు శేఖర్, భాగ్య శ్రీశైలం, సుజాత యాదగిరి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులుప్రభాకర్ రెడ్డి,కొమురయ్య, రఘుపతి రెడ్డి,పాండు,చిన్నరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంగపేట కాంగ్రెస్ నాయకులు





**తెలంగాణ వీణ/ములుగు:** మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగపేట గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుసేన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గారికి కేక్ కట్టు చేసిజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంగపేట మండల నాయకులు యూత్ నాయకులు గ్రామ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.మండే సూరీడు తానురెప రెపలాడే పతాకం తానునీ ఉనికే మాకు మార్గంనీ వ్యక్తిత్వాన్నిఅందుకోలేనంత కొలవలేనంత ఎదిగిన మా అన్న వెంకన్న నీ రూపమే ఓ అరుణకాంతినీ దైర్యమే మాకు అడుగు వేషి నిలువెత్తు ఆయుధంగా నడుస్తూమా అండ ఉంటూమా నీడలా మాతో నడుస్తున్న ఇరుసవడ్ల వెంకన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల నాయకులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన



**తెలంగాణ వీణ/ఏలూరు జిల్లా:** చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంగారెడ్డిగూడెం కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు అధ్యక్షతన ఈనాడు మరియు ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ ఈటీవీ భారత్ వారి చే డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ సౌజన్యంతో కళాశాలలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ వాటర్ నమోదు కార్యక్రమం విద్యార్థులను ఎంతో చైతన్యవంతులను చేస్తుంది వారికి ఓటు హక్కు పై అవగాహన కలిగిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో కె. స్లీవాజోజి మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. భవాని ప్రసాద్ మరియు జంగారెడ్డిగూడెం ఎంఈఓ రాముడు జంగారెడ్డిగూడెం రెండవ ఎమ్ ఈ ఓ రాముడు మొదలైన వారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఓటింగ్ నమోదు ఎలా చేసుకోవాలో వివరించారు . ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఓటింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎమ్. ఆర్. ఓ కే స్లీవాజోజి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ఓటర్లందరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ పి భవాని ప్రసాద్ మాట్లాడుతూ ఓటును నోటుకు అమ్ముకోవద్దు అని ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించారు . ఈ కార్యక్రమానికి. ఈ కార్యక్రమంలో కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎమ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విజయవంతం కావాలి అంటే పౌరులు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులు యు. వెంకటాచార్యులు సి హెచ్.బదరీ నారాయణ బి.అశోక్ డాక్టర్ జి. వి.లాల్ కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా..

**- ఆందోళన చేసిన మహిళలు - 20 రోజులుగా రిలే నిరాహార దీక్షలు**


**- నిరసనలు చేస్తూన్న ఆప్కాస్ కార్మికులు**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో :** జిల్లా కేంద్రమైన ఏలూరు లో కలెక్టర్ కార్యలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు , ఆప్కాస్ ఉద్యోగులు,మున్సిపల్ కార్మికులు,పెద్ద ఎత్తున ధర్నా సోమవరం చేసారు.తమ డిమాండు లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.అంగన్ వాడి కార్యకర్త ల జీతాలు 26 వేల రూపాయల ఇవ్వాలని,రిటర్మెంట్ అవకాశం కల్పించాలని కోరారు.ఎఫ్ ఆర్ ఎఫ్ యాప్ లను రద్దు చేయాలని,అద్దె సెంటెర్ ల పాత బాకీ లు చెల్లించి, 5 లక్షల వేతనం లో సగం పెన్షన్ కల్పించాలని కోరారు.మున్సిపల్ కార్మికుల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సింది అంటూ నినాదాలు చేశారు.కనీస జీతం 18500 రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖ లో విలీనం చేయాలని ఉద్యోగ భద్రత కలిపించాలని డిమాండ్ చేశారు.వేలది సంఖ్యలో ప్రైవేట్ ఉద్యోగులు అంగన్వాడి కార్యకర్తలు ఉపాధ్యాయులు ఆప్కాస్ కార్మికులు మున్సిపాలిటీ ప్రైవేటు ఉద్యోగులు సంయుక్తంగా ధర్నా నిర్వహించారు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు అంతేకాకుండా తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు గత 20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళనలు చేస్తున్నప్పటికిను ప్రభుత్వం ఏ విధమైన పరిష్కార చర్యలు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ ప్రైవేట్ కార్మికులు అంగన్వాడీ టీచర్లు మున్సిపాలిటీ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు జిల్లా కేంద్రమైన ఏలూరులో గత 20 రోజులుగా చేస్తున్న దీక్ష కార్మికులకు సిఐటియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఎం నాయకులు మద్దతు పలికి దీక్ష శిబిరాలు కూర్చొని సంఘీభావం తెలియజేశారు కలెక్టరేట్ను ముట్టడి చేసేందుకు ఆందోళనకారులు ప్రయత్నించగా పోలీసులు సత్వర చర్యలు చేపట్టారు భారీ గట్టను ఏర్పాటు చేసి ఏ విధమైన అల్లర్లు జరగకుండా తగు జాగ్రత్తలు పోలీస్ శాఖ తీసుకున్నారు అయినప్పటికీని ఒక్కసారిగా ఆందోళనకారులు కలెక్టరేట్లో చొరబడడానికి భారీ గేట్లను తోసి లోపలకు ప్రవేశించడానికి ప్రయత్నం చేశారు అయితే పోలీసులు శాంతి భద్రతలను పరిరక్షించే దిశగా తగు చర్యలు చేశారు ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలియజేశారు ప్రభుత్వం ఇప్పటికే ఆలస్యం చేసిందని ఇక మీదట సహించేది లేదని రానున్న కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఏలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజనాల రామ్మోహన్ రావు అన్నారు సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ లో ఉన్న ఉద్యోగులకు వెంటనే ఉద్యోగం వెంటనే శాశ్వతం చేయాలని కోరారు ప్రముఖ న్యాయవాది కట్టా సత్యనారాయణ మాట్లాడుతూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోర్టుపట్ల ఉల్లంఘన చేయడం సమంజసం కాదని అన్నారు ఉదయం నుంచి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వేలాదిమంది శిబిరాలు వేసుకొని ధర్నాలు కొనసాగించారు.

# తెలంగాణ బాలోత్సవ్‌ను జయప్రదం చేయండి


**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెంలో ఈనెల 29 30వ తేదీలలో ఘనంగా తెలంగాణ బాలోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ బాలోత్సవ్ రాష్ట్ర వ్యవస్థాపక కన్వీనర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ శివ కుమార్ తెలిపారు. స్థానిక విద్యానగర్ లో గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ తెలంగాణ బాలోత్సవంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు కూడా అర్హులేనని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ రెండు రోజుల పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వ్యాసరచన వక్తృత్వము చిత్రలేఖనము 4 క్విజ్ 5 శాస్త్రీయ నృత్యాలు తెలంగాణ జానపద నృత్యాలు సినీ నృత్యాలు పాటలు వాయిద్య సంగీతము ఫ్యాన్సీ డ్రెస్సెస్ తదితర అంశాలలో పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఇందులో ప్రతి విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు కూడా ఉంటాయని అంతేకాకుండా పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ 30 వ తేదీ సాయంత్రం జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రదానం చేయబడుతుందని ఈ మహా తెలంగాణ బాలోత్సవ్ ముగింపు వేడుకలకు ప్రముఖ రాజకీయ సినీ ప్రముఖులు అధికారులు కళాకారులు హాజరవుతారని రంగ రంగ వైభవంగా జరిగే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆచార్య డాక్టర్ మద్దెల పిలుపునిచ్చారు. అత్యవసర సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సినీ గాయకులు అపరబాలు అల్లి శంకర్ జాతీయ గాయకులు సినీ గాయకులు స్వరవిద్వాన్ కలవల రాందాస్ సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూర్ ధనరాజ్ సంఘ ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
మంగళవారం 9 జనవరి 2024






# టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా కెప్టెన్‌గా అతడే ఉండాలి.. దాదా కామెంట్స్



ఈ ఏడాది జూన్‌లో అమెరికా/వెస్టిండీస్ వేదికగా జరగాల్సి ఉన్న టీ20 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఉండాలని టీమిండియా మాజీ సారథి, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ అన్నాడు. 2022 టీ20 ప్రపంచకప్ ఓటమి తర్వాత రోహిత్‌కు విశ్రాంతినిచ్చిన సెలక్టర్లు.. హార్దిక్ పాండ్యాకు ఆ బాధ్యతలు అప్పగించారు. కానీ తాజాగా అతడికి గాయంతో రోహిత్ మళ్లీ టీ20లలోకి రీఎంట్రీ ఇచ్చాడు. టీ20 వరల్డ్ కప్ – 2024లో హార్దిక్ పాండ్యా సారథ్యంలోనే భారత్ బరిలోకి దిగుతుందని వాదనలు వినిపించగా తాజాగా పాండ్యాకు గాయం, రోహిత్ రీఎంట్రీతో ఈ మెగా టోర్నీలో టీమిండియా ఎవరి సారథ్యంలో ఆడుతుందనేది చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో దాదా ఈ వ్యాఖ్యలు చేశాడు. రోహిత్, కోహ్లీలు ఇద్దరూ పొట్టి ప్రపంచకప్‌లో ఆడాలని, ఈ ఇద్దరూ 14 నెలల విరామం తర్వాత అఫ్గానిస్తాన్‌తో సిరీస్ ఆడుతున్నా.. వచ్చిన నష్టమేమీ లేదని, ఆ ఇద్దరూ రాణిస్తారని ధీమా వ్యక్తం చేశాడు. పీటీఐతో మాట్లాడుతూ దాదా తెలిపాడు.గంగూలీ మాట్లాడుతూ 'టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉండాలి. విరాట్ కోహ్లీ కూడా ఆ జట్టులో ఉండాలి. కోహ్లీ అద్భుతమైన ప్లేయర్. చాలా గ్యాప్ తర్వాత ఈ ఇద్దరూ టీ20 క్రికెట్ ఆడుతున్నా ఈ ఇద్దరూ రాణించగలరు..' అని అన్నాడు. 2022 నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ఇంగ్లండ్‌తో ముగిసిన టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో ఓడిన తర్వాత రోహిత్, కోహ్లీలు అంతర్జాతీయ స్థాయిలో టీ20లు ఆడలేదు. తాజాగా ఈ ఇద్దరినీ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ.. అఫ్గాన్‌తో ఈనెల 11 నుంచి మొదలుకాబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఎంపికచేసింది.యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పైనా గంగూలీ ప్రశంసలు కురిపించాడు. దక్షిణాఫ్రికా వేదికగా ఇటీవలే ముగిసిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో జైస్వాల్ విఫలమైనా అతడు కెరీర్ ఆరంభంలోనే ఉన్నాడని, రాబోయే రోజుల్లో ఈ లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్‌కు మరిన్ని అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశాడు.

## క్రికెట్టే కాదు.. కపిల్ దేవ్ డాన్స్ కూడా ఇరగదీశాడుగా!




ఇండియాకు మొదటిసారి ప్రపంచ కప్ రుచి చూపించిన కపిల్ దేవ్ అటు బ్యాటింగ్ లోనూ, ఇటు బౌలింగులోనూ అదరగొడతాడనేది అందరికీ తెలిసిన విషయమే! కానీ అభిమానులకు తెలియని విషయం ఇంకొకటుంది! అదేంటంటే అతను డాన్సు కూడా ఇరగదీసేస్తాడు. జనవరి 6 కపిల్ బర్త్ డే. ఆ రోజు తన 65వ బర్త్ డేను పురస్కరించుకుని కపిల్ పార్టీ చేసుకున్నాడు. అంతకుముందు ఒకసారి కపిల్ తన భార్యతో కలసి ఒక హిందీ పాటకు డాన్సు చేసిన వీడియోను కపిల్ అభిమాని ఒకరు తాజాగా అతని పుట్టినరోజు సందర్భంగా పోస్ట్ చేశాడు. ఇప్పుడీ వీడియో వైరల్‌గా మారింది.

## హెన్రిచ్ క్లాసెన్ సంచలన నిర్ణయం



**హైదరాబాద్:** టెస్టు క్రికెట్‌కు దక్షిణాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ వీడ్కోలు పలికాడు. వన్డే, టి20 ఫార్మాట్లలలో ఆడుతానని, టెస్టుకు మాత్రమే గుడ్‌బై చెప్పానని వివరించారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలిగినందుకు బాధగా ఉందని క్లాసన్ చెప్పారు. టెస్టు బ్యాట్స్‌మెన్‌గా దేశానికి ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు క్లాసెన్ నాలుగు టెస్టు మ్యాచ్‌లు ఆడి 104 పరుగులు చేశారు. 2019లో భారత్‌పై ఆరంగ్రేటం చేయగా 2023లో వెసిండీస్‌పై తన చివరి టెస్టు ఆడాడు. ఆస్ట్రేలియాపై 35 పరుగులు అతడికి టెస్టుల్లో అత్యధిక పరుగులు కావడం గమనార్హం. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ తరపున ఆడుతున్నాడు. హెన్రీచ్ టి20, వన్డేలలలో దక్షిణాఫ్రికా తరపున దూకుడుగా బ్యాటింగ్ చేస్తాడు.

## పాండ్యా లేకపోతే రోహితే కెప్టెన్: చోప్రా



**హైదరాబాద్:** ఆఫ్ఘానిస్తాన్‌తో టి20 సిరీస్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని ఎంపిక చేయడంతో టీమిండియా బలంగా మారిందని మాజీ చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్ తెలిపారు. ప్రపంచ కప్ ముందు భారత్ మూడే మ్యాచులు ఆడ నుండడంతో వీరిని జట్టులోకి తీసుకున్నారు. తరువాత ఐపిఎల్ ఉండడంతో గాయపడిన ఆటగాళ్లు అప్పటివరకు కోలుకునే ఆస్కారం ఉందని చెప్పారు. అలాగే యువకులకు కూడా మరిన్ని అవకాశాలు కల్పించడం అభినందనీయం ప్రశంసించారు. ఆఫ్గాన్ సిరీస్‌తో పాటు వరల్డ్ కప్‌లో సీనియర్లను తప్పకుండా చూస్తామని ఎంఎస్‌కె పేర్కొన్నారు.హార్ధిక్ పాండ్యా గాయపడడంతో రోహిత్ శర్మకు టీమిండియా పగ్గాలు అందిస్తారని ముందే భావించానని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పేర్కొన్నారు. వరల్డ్ కప్‌లో హార్ధిక్ పాండ్యా గాయపడడంతో అతడు కెప్టెన్‌గా ఉండడని ముందే ఊహించానన్నారు. పాండ్యా ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు దూరంగా ఉండడంతో నేరుగా అతడు ఐపిఎల్‌లో ఆడే అవకాశం ఉందని ఆకాశ్ వెల్లడించారు. గాయం కోలుకొని, ఫిట్‌నెస్ సాధిస్తే అతడు నేరుగా టి20 వరల్డ్ కప్‌లో వస్తాడని లేకపోతే రోహిత్‌కే బాధ్యతలు అప్పగిస్తారన్నారు.

## ముంబై ఇండియన్స్‌కు షాక్.. ఐపిఎల్ 2024కు సూర్య దూరం?



భారత టీ20 స్టార్ బ్యాట్స్ మెన్ సూర్యకుమార్ యాదవ్ .. ఐపిఎల్ 2024కు దూరమయ్యే అవకాశం ఉంది. ఇటీవల చీలమండల గాయానికి గురైన సూర్యకుమార్.. ఇప్పుడు స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో సూర్య చికిత్స పొందుతున్నాడు.మరో రెండు మూడు రోజుల్లో సర్జరీ కోసం సూర్య జెర్మనీ వెళ్లనున్నట్లు తాజాగా బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో ఈ ఏడాది జూన్ లో జరిగే టీ20 ప్రపంచకప్ దృష్టిలో పెట్టుకుని బిసిసిఐ.. సూర్యను ఐపిఎల్ లో ఆడించే సాహసం చేయకపోవచ్చని తెలుస్తోంది. ఒకవేళ సూర్య ఐపిఎల్ ఆడకపోతే.. ముంబయి ఇండియన్స్ జట్టకు భారీ దెబ్బ తలిగిలినట్లే గాయం కారణంగా ఈనెల 11 నుంచి ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న టీ20 సిరీస్ కు కూడా సూర్యకుమార్ దూరమయ్యాడు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బంగ్లా కెప్టెన్ షకిబ్ అల్ హసన్ ఘన విజయం..



పార్లమెంట్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు కెప్టెన్ షకిబ్ అల్ హసన్ గెలుపొందాడు. బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు ఆదివారం జరిగిన 12వ సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాన మంత్రి షేక్ హసీన్ నేతృత్వంలోని అధికార అవామీ లీగ్ పార్టీ తరఫున మగురా–1 నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బంగ్లా కెప్టెన్ షకిబ్ అల్ హసన్ ఘన విజయం..పార్లమెంట్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు కెప్టెన్ షకిబ్ అల్ హసన్ గెలుపొందాడు. బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు ఆదివారం జరిగిన 12వ సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాన మంత్రి షేక్ హసీన్ నేతృత్వంలోని అధికార అవామీ లీగ్ పార్టీ తరఫున మగురా–1 నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు పోటీ చేసి షకిబ్ అల్ హసన్ విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో షకిబ్‌కు 1,85,388 ఓట్లు పడగా.. సమీప ప్రత్యర్థి బంగ్లాదేశ్ కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థి కాజీ రెజాల్ హుస్సేన్‌కు 45,993 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో 1,39,395 ఓట్ల తేడాతో షకిబ్ భారీ విజయం సాధించాడు. ఇక, అవామీ లీగ్ పార్టీ.. ఈ ఎన్నికల్లో మూడింట రెండొంతుల స్థానాల్ని గెలుచుకుని మరోసారి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది.కాగా, షకిబ్ అల్ హసన్ ప్రస్తుతం బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఎన్నికల్లో గెలవడంతో షకిబ్‌కు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ, మంత్రిగా అవకాశం వస్తే.. క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. ఇటీవల ఇండియాలో జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో బంగ్లాదేశ్ జట్టుకు షకిబ్ కెప్టెన్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.పోటీ చేసి షకిబ్ అల్ హసన్ విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో షకిబ్‌కు 1,85,388 ఓట్లు పడగా.. సమీప ప్రత్యర్థి బంగ్లాదేశ్ కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థి కాజీ రెజాల్ హుస్సేన్‌కు 45,993 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో 1,39,395 ఓట్ల తేడాతో షకిబ్ భారీ విజయం సాధించాడు. ఇక, అవామీ లీగ్ పార్టీ.. ఈ ఎన్నికల్లో మూడింట రెండొంతుల స్థానాల్ని గెలుచుకుని మరో సారి అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది.కాగా, షకిబ్ అల్ హసన్ ప్రస్తుతం బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఎన్నికల్లో గెలవడంతో షకిబ్‌కు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ, మంత్రిగా అవకాశం వస్తే.. క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. ఇటీవల ఇండియాలో జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో బంగ్లాదేశ్ జట్టుకు షకిబ్ కెప్టెన్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

## తొలి భారత క్రికెటర్‌గా దీప్తి శర్మ అరుదైన రికార్డు..

భారత మహిళల జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అరుదైన రికార్డు సాధించింది. టీ20 క్రికెట్ కెరీర్ లో దీప్తి.. 1000 పరుగులు చేయడంతోపాటు 100 వికెట్లను తన ఖాతాలో వేసుకుని నయా రికార్డు నెలకొల్పింది. ఇప్పటివరకు మెన్స్ క్రికెట్ లోనూ ఈ ఘనతను ఎవరూ సాధించలేదు. దీంతో ఈ ఘనత సాధించిన తొలి భారత క్రికెటర్ గా దీప్తి నిలిచింది.గత ఆదివారం ఆస్ట్రేలియా–భారత్ మహిళ జట్లు మద్య రెండో టీ20 జరిగిన విషయ తెలిసిందే. ఈ మ్యాచ్ లో దీప్తి శర్మ.. 30 పరుగుల్న చేయడంతో పాటు రెండు వికెట్లు తీయడంతో ఈ అరుదైన ఫీట్ ను అందుకుంది. అయితే, ఈమ్యాచ్ లో ఆసీస్ బ్యాట్స్ ఉమెన్స్ రాణించడంతో భారత్ ఓడిపోయింది. దీంతో రెండు మ్యాచ్ ల టీ20 సిరీస్ 1–1తో డ్రాగా ముగిసింది.



## పేలిన టాప్ గన్స్.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో భారత షూటర్లకు గోల్డ్ మెడల్

ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకంతో మెరిసిన భారత షూటర్లు ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లోనూ అదరగొట్టారు. భారత పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ విభాగంలో వరుణ్ తోమర్, అర్జున్ సింగ్ చీమా, ఉజ్వల్ మాలిక్ బృందం పసిడి పతకం కొల్లగొట్టింది.జకర్తాలో సోమవారం జరిగిన ఫైనల్లో వరుణ్ (586), అర్జున్(579), ఉజ్వల్ (575)లు 1,740 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. భారత షూటర్ల దెబ్బకు రెండు, మూడు స్థానాలకే పరిమితమైన ఇరాన్, కొరియా



షూటర్లు వెండి, కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. మరోవిషయం ఏంటంటే.. వ్యక్తిగత విభాగంలో వరుణ్, అర్జున్‌లు ఫైనల్ చేరుకొని పతకం ఖాయం చేశారు.

## తోమర్‌కు ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు.. 14వ భారత షూటర్‌గా రికార్డు

భారత స్టార్ షూటర్ వరుణ్ తోమర్ ప్రతిష్ఠాత్మక ప్యారిస్ ఒలింపిక్స్ ( 2024) బెర్తు దక్కించుకున్నాడు. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో పసిడి పతకంతో మెరిసిన అతడు విశ్వక్రీడలకు అర్హత సాధించాడు.అర్జున్ సింగ్ చీమా, ఉజ్వల్ మాలిక్‌లతో కలిసి తోమర్ టీమ్ విభాగంలో దేశానికి బంగారు పతకం అందించాడు. అంతేకాదు వ్యక్తిగత విభాగంలోనూ ఫైనల్‌కు అర్హత సాధించాడు. తద్వారా ఈ స్టార్ షూటర్ ఒలింపిక్స్ బెర్తు దక్కించుకున్నాడు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో అతడు విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. దాంతో భారత్ నుంచి ప్యారిస్ బెర్తు సొంతం చేసుకున్న 14వ షూటర్‌గా తోమర్ గుర్తింపు సాధించాడు.



## 'దేవర' ప్రచార వీడియో వచ్చేసింది!



కొరటాల శివ దర్శకత్వంలో రూపు దిద్దుకుంటున్న దేవర మూవీ నుంచి వచ్చిన మొదటి ప్రచార వీడియో మామూలుగా లేదు. ఒకటింపావు నిమిషం నిడివి ఉన్న ఈ వీడియోలో ఎన్టీఆర్ చాలా పవర్ ఫుల్ గా కనిపించాడు. ఈ వీడియోని బట్టి చూస్తే ఇది సముద్రం, సముద్రదొంగల నేపథ్యంలో సాగే కథ అని అర్థమవుతోంది. కొందరు దొంగలు సముద్రంలో ఒక ఓడపైకి వెళ్లి సరకు దోచుకురావడాన్ని ఈ వీడియోలో చూపించారు.అలాగే సముద్రం ఒడ్డున జరిగిన ఫైటింగ్ సీన్ లో ఎన్టీఆర్ తన శత్రువుల్ని చీల్చి చెండాడుతున్న సీన్ భయం గొలిపేదిగా ఉంది. చివర్లో ఎన్టీఆర్ 'ఈ సముద్రం సేపల కంటే కత్తుల్నీ, నెత్తుర్నీ ఎక్కువ చూసుంటాది. అందుకేనేమో దీన్ని ఎర్ర సముద్రం అంటారు' అంటూ పలికిన డైలాగ్ గూస్ బంప్స్ తెప్పించేదిగా ఉంది. ఏప్రిల్ 5న విడుదలయ్యే దేవర కోసం జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## 'సలార్' సక్సెస్ సెలబ్రేషన్స్.. హ్యాపీ మూడ్‌లో ప్రభాస్, ప్రశాంత్ నీల్

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్, 'కేజీఎఫ్?' ఫేమ్? ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'సలార్'. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 22న విడుదలైన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ఈ ఏడాది ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే తొలిరోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా నిలిచింది సలార్. ఇక ఇప్పటివరకు ఈ సినిమా కలెక్షన్స్ చూసుకుంటే.. 17 రోజుల్లో రూ.687 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. సినిమా చివరలోనే సలార్-2 గురించి అనౌన్స్ చేయడంతో శౌర్యాంగ పర్వంపై అంచనాలు మరింతగా పెరిగాయి. సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అంతా ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.ఇక ఈ మూవీ ప్రస్తుతం మంచి టాక్‌తో సక్సెస్‌ఫుల్‌గా ప్రదర్శించబడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం సలార్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని మైత్రి మూవీ మేకర్స్ చిత్ర నిర్మాణ కార్యాలయంలో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్, దర్శకుడు ప్రశాంత్ నీల్ సందడి చేశారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## సల్మాన్‌ఖాన్ ఫామ్‌హౌస్‌లోకి వెళ్లేందుకుయత్నం.. ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద ఇద్దరు వ్యక్తులు హల్‌చల్ చేశారు. ముంబైకి సమీపంలో గల పన్వేల్ ప్రాంతంలోని సల్మాన్‌కు చెందిన అర్పితా ఫామ్ హౌస్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పన్వేల్ పోలీసులు ఆ ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. జనవరి 4వ తేదీన ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ ఇద్దరు నిందితుల్ని అజేశ్ కుమార్ ఓంప్రకాశ్ గిల్, గురుసేవక్ సింగ్ తేజ్‌సింగ్‌గా గుర్తించారు.ముందు ఫామ్‌హౌస్ వద్దకు వచ్చిన ఆ ఇద్దరు కంచెను ఆనుకుని ఉన్న చెట్టు ఎక్కి సల్మాన్ ఫామ్‌హౌస్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. అయితే, తాము సల్మాన్ ఖాన్ అభిమానులమని, ఆయనను



కలిసేందుకు ముంబై నుంచి వచ్చినట్లు సెక్యూరిటీకి చెప్పారు. ఈ మేరకు వారు తప్పుడు పేర్లు, ఫేక్ ఆధార్‌కార్డులను సెక్యూరిటీకి చూపించారు. వారిపై అనుమానం వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితుల నుంచి నకిలీ అదార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. 'న్యూ పన్వేల్ ప్రాంతంలోని అర్పితా ఫామ్‌హౌస్‌లోకి ప్రవేశించేందుకు యత్నించిన ఇద్దరు వ్యక్తులపై పన్వేల్ రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఘటనపై తదుపరి విచారణ జరుగుతోంది' అని ఇన్‌స్పెక్టర్ అనిల్ పాటిల్ తెలిపారు.కాగా, సల్మాన్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వై ప్లస్ భద్రతను కల్పిస్తున్న విషయం తెలిసిందే. బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు రావడంతో ముంబై పోలీసులకు చెందిన ప్రొటెక్షన్ బ్రాంచ్ సల్మాన్ భద్రతను ఎక్స్ కేటగిరీ నుంచి వైప్లస్‌కు పెంచారు. భద్రత పెంపుతో సల్మాన్ వెంట నిత్యం ఇద్దరు సాయుధ గార్డులు ఉంటారు. మరోవైపు సల్మాన్ ఇంటి వద్ద రోజంతా ఇద్దరు గార్డులు పహారా కాస్తుంటారు.

## పవన్ కల్యాణ్ 'ఓజీ' చేతులు మారలేదు.. క్లారిటీ ఇచ్చిన మేకర్స్



రీసెంట్‌గా బ్రో సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్. ఆయన నుంచి వస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ ఓజీ. రన్ రాజా రన్, సాహో చిత్రాల ఫేం సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఇక ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా చేతులు మారినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను డీవీవీ సంస్థ భారీ మొత్తానికి పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అప్పగించినట్లు కథనాలు వచ్చాయి. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఫ్యాన్స్ నిజమే అనుకోని షేర్ చేయడం మొదలుపెట్టారు.అయితే ఈ వార్తలపై తాజాగా డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ క్లారిటీ ఇచ్చింది. "ఓజీ మాదేఓజీ ఎప్పటికీ మాదే" అంటూ చిత్ర బృందం రాసుకోచ్చింది. ఓజీ చిత్రం ఎలా ఉండబోతుందనే విషయంలో తమకు ఫుల్ క్లారిటీ ఉందని. మేము దాని దిశగా ముందుకు సాగుతున్నాము. పవన్ కల్యాణ్ కు ఎల్లప్పుడూ కృతజ్ఞతలు. "చిరుత బాగా ఆకలి మీద ఉంది. ఒక్కసారి వేటకు వచ్చిందంటే ఇంకేమీ మిగలదు" అంటూ డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ రాసుకోచ్చింది.

## డెమి గాడ్‌గా ఉపేంద్ర.. ఆకట్టుకుంటున్న 'యుఐ' టీజర్




కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర దాదాపు ఏడేళ్లు గ్యాప్ తీసుకొని తీస్తున్న తాజా చిత్రం . మనోహరన్- శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే సంక్రాంతి కానుకగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేశారు.ఈ టీజర్ లాంఛ్ కార్యక్రమానికి కన్నడ స్టార్ నటుడు శివ రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా రాగా.. వరల్డ్ ఆఫ్ యూఐ పేరిట ఉన్న ఈ టీజర్‌ను శివన్న విడుదల చేశాడు. ఇక ఈ టీజర్ చూస్తే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. కథ గురించి ఏ మాత్రం హింట్ ఇవ్వకుండా ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా ఈ టీజర్ సాగింది. ఇక ఈ మూవీలో ఉపేంద్ర దున్నపోతుపై ఎంట్రీ ఇవ్వడం చూస్తుంటే డెమి గాడ్‌గా కనిపించబోతున్నట్లు సమాచారం.

## శ్రీవారికి తలనీలాలు సమర్పించిన టాలీవుడ్ నటి!

ప్రముఖ నటి సురేఖావాణి సోమవారం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, తలనీలాలు సమర్పించారు. అనంతరం బయటకువచ్చి సెలబ్రిటీ పాయింట్ వద్ద వేచి చూస్తున్న ఫోటోగ్రాఫర్లకు పోజులిచ్చారు. పక్కన ఆమె కుమార్తె సుప్రీత కూడా ఉంది. అంతకుముందు ఆమె మెట్లమార్గంలో తిరుమల చేరుకున్నారు. కొందరు భక్తులు సురేఖావాణిని గుర్తు పట్టి ఆమెతో సెల్ఫీలు దిగారు.




## ఒక్కటి కాబోతున్న విజయ్ -రష్మిక.. ఫిబ్రవరిలో ఎంగేజ్‌మెంట్..?

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.



## రామ మందిరానికి 'హనుమాన్' చిత్ర బృందం విరాళం.. ప్రతి టికెట్‌పై 5 రూపాయలు



రామ మందిరం ప్రారంభోత్సవం వేళ 'హనుమాన్' చిత్ర బృందం కీలక నిర్ణయం తీసుకుంది. 'హనుమాన్' సినిమా ప్రతి టికెట్‌పై ఐదు రూపాయలను రామ మందిరానికి విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. తేజ సజ్జ కథానాయకుడిగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్'. అన్ని కార్యక్రమాలూ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా.. జనవరి 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో భాగంగానే ఈ సినిమా ప్రతి టికెట్‌పై 5 రూపాయలను రామ మందిరానికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించింది. చిత్ర బృందం నిర్ణయాన్ని ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన 'హనుమాన్' ప్రీ రిలీజ్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి ప్రకటించారు.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు

email:
telanganaveenaofficial@gmail.com
Website:
https://telanganaveena.com/

91 90525 22626
91 98485 99616



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written